తెలంగాణ
# ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 01 బుధవారం 12 - 03 - 2025 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజీలు : 2

## తెలంగాణ తొలిదశ ఉద్యమ నాయకురాలు మృతి

- నివాళులర్పించిన తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్
- పలు పార్టీల నాయకులు

ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరు మున్సిపల్ పరిధిలోని ఇందిరానగర్కు చెందిన తెలంగాణ తొలిదశ ఉద్యమ నాయకురాలు, కాంగ్రెస్ నాయకురాలు కందుకూరి అయిలమ్మ మంగళవారం మృతి చెందారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఆమె భౌతికకాయాన్ని సందర్శించి భౌతికకాయంపై కాంగ్రెస్ జెండా కప్పి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దామరోజు వీరాచారి అయిలమ్మ మృతి పట్ల సంతాపం తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు అయిలమ్మ భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళు లర్పించారు. నివాళలర్పించిన వారిలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీ నర్సింహారెడ్డి, మార్కెట్ చైర్మన్ నూనెముంతల విమలావెంకటేశ్వర్లు, సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మార్కెట్ డైరెక్టర్ వన్నాల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు



గుండగాని రామచంద్రు, బద్దం నాగార్జునరెడ్డి, ప్రతాపరెడ్డి, సోమనర్సయ్య, రమేష్, నాగయ్య, రమేష్, మార్కెట్ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ జిల్లా కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్, బీజేపీ నాయకులు కందుకూరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## ముదిరాజుల ఆర్థికాభివృద్ధికి..
## పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

ప్రజావారధి/మోత్కూరు

ముదిరాజ్ ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని చెరువు కట్ట చౌరస్తా వద్ద మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన చేపల మార్కెట్ ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని మున్సిపాలిటీ సహకారంతో చేపల మార్కెట్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ముదిరాజ్లు తాజా చేపలు అమ్మి ప్రజల మన్ననలు పొందాలని కోరారు. ముదిరాజ్ సంఘం నాయకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గుర్రం కవితలక్ష్మీ నర్సింహారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, మార్కెట్ చైర్మన్ నూనె ముంతల విమలావెంకటేశ్వర్లు, డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి,



చేపల మార్కెట్ ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సామేల్

సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ కె.సతీష్ కుమార్, కాంగ్రెస్ మండల ప్రధానకార్యదర్శి రాచకొండ బాలరాజు, పట్టణ అధ్యక్షుడు గుండగాని రామచంద్రు, నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, నాయకులు పురుగుల వెంకన్న, బొడ్డుపల్లి కల్యాణ్ చక్రవర్తి, పేలపూడి సత్యనారాయణచౌదరి, మజీద్ కోమటి మత్స్యగిరి, బద్దం నాగార్జునరెడ్డి, మల్లారెడ్డి, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## గ్రూప్- 2లో..
## మోత్కూరు వాసికి స్టేట్ 11వ ర్యాంక్

ప్రజావారధి/మోత్కూరు



మోత్కూర్కు చెందిన గుర్రం సాయి కృష్ణారెడ్డి గ్రూప్-2 ఫలితాల్లో స్టేట్ 11వ ర్యాంకు సాధించారు. సాయికృష్ణారెడ్డి ప్రస్తుతం యాదాద్రి కలెక్టరేట్ లోని రెవెన్యూ డిపార్ట్మెంట్లో జూనియర్ అసిస్టెంట్గా పని చేస్తున్నాడు. సాయి కృష్ణారెడ్డి తల్లిదండ్రులు మోహన్ రెడ్డి, స్వరాజ్యం మోత్కూర్లో కిరాణా షాపు నిర్వహిస్తూ తమ బిడ్డలను కష్టపడి చదివించారు. మొదట సాఫ్ట్వేర్ ఉద్యోగం చేసిన సాయి కృష్ణారెడ్డి గ్రూప్ 4 రాయగా జిల్లా ఫస్ట్ ర్యాంక్ సాధించాడు. జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం రావడంతో జాబ్ చేస్తూనే ఉన్నత స్థానాల్లోకి వెళ్లాలన్న లక్ష్యంతో కష్టపడి చదివి గ్రూప్ 2 రాయడంతో మొదటి ప్రయత్నంలోనే స్టేట్ 11వ ర్యాంక్ సాధించినట్టు తెలిపారు. సాయి కృష్ణారెడ్డి చెల్లెలు సుప్రియ గ్రూప్-4 రాసి ఉద్యోగం రాగా మోత్కూర్ మున్సిపాలిటీలో వార్డు ఆఫీసర్గా పనిచేస్తోంది. బిడ్డలిద్దరు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సాయి కృష్ణారెడ్డి గ్రూప్ 2లో స్టేట్ 11వ ర్యాంకు సాధించడంతో అతన్ని పలువురు అభినందించారు.

## సీఎం సహాయ నిధి పేదలకు వరం



ప్రజావారధి/మోత్కూరు

సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్ అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని పద్మశాలి కాలనీకి చెందిన రేగోటి మణెమ్మకు సీఎం సహాయ నిధి కింద మంజూరైన రూ.38 వేల చెక్కును మంగళవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని, మెరుగైన వైద్యం చేయించుకోవడానికి ప్రభుత్వం సీఎం సహాయనిధి ద్వారా సాయం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండు శ్రీను, వంగరి రాములు, సత్యనారాయణ, నర్సింహ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-2లో 60వ ర్యాంక్ సాధించిన
## ఇటుకులపహాడ్ వాసి రచ్చ పవన్ కుమార్

ప్రజావారధి/శాలిగౌరారం



శాలిగౌరారం మండలం ఇటుకులపహాడ్ గ్రామానికి చెందిన రచ్చ పవన్ కుమార్ గ్రూప్-2 ఫలితాల్లో స్టేట్ 60వ ర్యాంక్ సాధించారు. గ్రూప్ 4 రాసి ఉద్యోగం సాధించిన పవన్ కుమార్ ప్రస్తుతం నల్గొండ జిల్లా పెద అడిశర్ల పల్లి మండల తహసీల్దార్ కార్యాలయం లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఉన్నత ఉద్యోగం సాధించాలన్న లక్ష్యంతో గ్రూప్ -1 రాసిన అతను అందులో 434 మార్కులు వచ్చాయని, ర్యాంక్లు ఇంకా ప్రకటించలేదని, దాంట్లో మంచి ర్యాంక్ వచ్చే అవకాశముందని తెలిపారు. గ్రూప్ 2 ఫలితాల్లో స్టేట్ 60వ ర్యాంక్ రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తన తల్లిదండ్రులు శ్రీనివాస్, తిరుమలేశ్వరి తనను ఎంతో కష్టపడి చదివించారన్నారు. గ్రూప్-2లో స్టేట్ ర్యాంక్ సాధించిన పవన్ కుమార్ను పలువురు అభినందించారు.

## గోవిందాపురం సర్పంచ్ ఎన్నికల్లో..
## ఎస్సీ రిజర్వేషన్ అమలు చేయాలి



- సీపీఎం అడ్డగూడూరు మండల కార్యదర్శి అనిల్ కుమార్
- గోవిందాపురంలో 30 ఏళ్లుగా ఎస్సీలకు ప్రాతినిధ్యం లేదు
- ఎస్సీల జనాభా తక్కువగా చూపుతున్నారని ఆరోపణ
- కలెక్టరేట్లో వినతిపత్రం అందజేత

ప్రజావారధి/మోత్కూరు

అడ్డగూడూరు మండలం గోవిదాపురం గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ అమలు చేయాలని సీపీఎం అడ్డగూడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. గోవిందాపురం గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ మంగళవారం ఆయన యాదాద్రి కలెక్టరేట్లో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గోవిందపురంలో బీసీ.బి.తొగట, ఎస్సీ.మాదిగ రెండే సామాజిక వర్గాలు ఉన్నాయని, ఎన్నో ఏళ్లుగా ఈ సామాజిక వర్గాలకు చెందిన జనాభానే ఇక్కడ నివసిస్తున్నారని తెలిపారు. గ్రామపంచాయతీ ఏర్పడిన నాటి నుంచి ఒక్కసారి మాత్రమే ఎస్సీ రిజర్వేషన్ కల్పించగా సర్పంచ్ ఎన్నికయ్యారని, ఆ తర్వాత నుంచి నేటి వరకు సుమారు 30 ఏళ్లుగా మళ్లీ ఎస్సీలకు రిజర్వేషన్ అమలు చేయడం, ఒక్క బీసీ వర్గానికే రిజర్వేషన్ అమలు చేస్తున్నారన్నారు. రిజర్వేషన్ అమలు కాకుండా అధికారులు తక్కువ జనాభా చూపుతున్నారని, జనాభా పెరుగుతున్నా రిజర్వేషన్లలో తమకు దక్కాల్సిన వాటా ఎందుకు అమలు చేయడం లేదని, ఎస్సీలకు రిజర్వేషన్ అమలు చేయకుండా రాజకీయంగా ఎదగకుండా అణిచివేస్తున్నారని ఆరోపించారు. అధికారులు సమ న్యాయం పాటించేలా చర్యలు తీసుకోవాలని, వెంటనే ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో జనాభాపై విచారణ చేసి ఎస్సీ రిజర్వేషన్ అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు శీలం శ్రీనివాస్, చంద్రయ్య, లింగయ్య, రాములు ఆయన వెంట ఉన్నారు.